కలెక్టరేట్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

ఎల్ ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలి

- నాడు భట్టి, ఉత్తమ్,సీతక్క మాటిచ్చి ఇవ్వాళ తప్పడం సరికాదు
- ఇచ్చిన హామీని నెరవేర్చకపోతే వెంట పడుతూనే ఉంటాం
- మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ, మార్చి 7: అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేస్తానని చెప్పి ఈరోజు డబ్బులు వసూలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పకుండా ఉచితంగా ఎల్ఆర్ఎస్ అమలు చేయాలని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలని కోరుతూ గురువారం ఆయన కలెక్టర్ హరిచందనకు ఉచితంగా వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు అనేక ఉచిత హామీలు ఇచ్చిన కాంగ్రెస్ నేతలు ఇయ్యాళ ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. నాడు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు సీతక్క ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేస్తామని ఇచ్చిన మాట నిజం కాదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎల్ఆర్ఎస్ పేరుతో దోపిడీ చేస్తుందని విమర్శలు చేస్తూ మేం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉచితంగా అమలు చేస్తామని హామీ ఇచ్చి ఇవ్వాళ ఎందుకు డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రశ్నించారు. ఎల్ఆర్ఎస్‌ను నిలిపి వేయాలని కోర్టులో పిల్ వేసిన కోమటిరెడ్డి ఇయ్యాళ నోరేందుకు ఎత్తడం లేదని అన్నారు. రాష్ట్రంలో సాగు, తాగు నీళ్ల కోసం రోడ్లపై ధర్నాలు చేసే పాత రోజులు వచ్చాయని బంగారం లాంటి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కాదని కల్లబొల్లి కబుర్లు, మాయ మాటలు నమ్మి కాంగ్రెస్‌కు అధికారం యిచ్చినందుకు ప్రజలు బాధపడుతున్నారన్నారు.

కలెక్టర్‌పై కంచర్ల అసహనం

ఎల్ఆర్ఎస్‌పై వినతి పత్రం ఇవ్వడానికి మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి మధ్యాహ్నం 12 గంటలకు కలెక్టరేట్‌కు వెళ్లగా కలెక్టర్ హరిచందన కాసేపు కంచర్లను కార్యాలయంలోనికి అనుమతి ఇవ్వలేదు. దాంతో ఆయన వెయిటింగ్ హాల్‌లో కూర్చొని తర్వాత అనుమతి ఇవ్వగా వినతి పత్రం ఇచ్చి తర్వాత కలెక్టర్‌పై అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి..అధికారులు అందరికీ ప్రాధాన్యత ఇవ్వాలని ఇలా ఇబ్బంది పెట్టటం సరికాదని అన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొర్ర సుధాకర్, కనగల్ ఎంపీపీ కరీం పాషా, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బోనగిరి దేవేందర్, మెరుగు గోపి, సింగం రామ్మోహన్, మారగోని గణేశ్, పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, బకరం వెంకన్న, బొమ్మ రబోయిన నాగార్జున, కందుల లక్ష్మయ్య, వనపర్తి నాగేశ్వర్ రావు పాల్గొన్నారు.

ఇంటింటికీ తాగునీరు ఇవ్వడానికి ప్రణాళిక సిద్ధం చేయండి

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్, మార్చి 7 : నకిరేకల్ మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో ఇంటింటికీ తాగునీరు ఇవ్వడానికి వారం రోజుల్లో ప్రణాళికలు తయారుచేయాలని అధికారులను ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశించారు. నకిరేకల్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం జరిగిన సర్వసభ్య సమావేశంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ. 32.93 కోట్ల వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ వచ్చే వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అమృత్ స్కీం కింద రూ.25 కోట్లు మంజూరయ్యాయని, నకిరేకల్ మున్సిపాలిటీలోని ప్రతి ఇంటికి తాగునీరు అందేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో కమిషనర్ బాలయ్య, తాసీల్దార్ మహ్మద్ జహీరుద్దీన్, వైస్ చైర్‌పర్సన్ మురారిశెట్టి ఉమారాణీకృష్ణమూర్తి, మున్సిపల్ ఏఈ గౌతమ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేట్టాలి

కట్టంగూర్ : గ్రామాల్లో వేసవి కాలంలో నీటి సమస్యల రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం ఎంపీపీ జెల్లా ముత్తి లింగయ్య అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నీటి ఎద్దడి నివారణకు సీఎం రేవంత్‌రెడ్డి నియోజకవర్గానికి రూ. కోటి మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం బదిలీపై వెళ్లిన ఎంపీడీఓ పోరెళ్ల సునీత, ఎంపీఓ మహ్మద్ అథర్ పర్వేజ్‌కు వీడ్కోలు సన్మానం నిర్వహించి శాలువా, పూలమాలతో సన్మానించారు. సమావేశంలో ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్ రావు, తాసీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపీఓ సన్ని అబ్రాహం, సూపరింటిండెంట్ చింతమల్ల చలపతి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

చిట్యాల : చిట్యాల 4 వ వార్డు పరిధిలో రూ.25 లక్షలతో నిర్మించనున్న డ్రైనేజీ పనులను, మండలంలోని వట్టిమర్తి, వణిపాకలలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా .పట్టణంలో పారిశుధ్య సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, జడ్పీటీసీ సుంకరి ధన మ్మాయాదగిరి, కౌన్సిలర్లు కోణేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, జమాండ్ల జయమ్మ, జడ పూలమ్మ, జిట్టా పద్మ, పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా జూనియర్ బాలుర హ్యాండ్‌బాల్ జట్టు ఎంపిక

నల్లగొండ రూరల్, మార్చి 7 : రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఉమ్మడి నల్లగొండ జిల్లా జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ జట్టును గురువారం జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ అవుట్‌డోర్ స్టేడియంలో ఎంపిక చేశారు. ఈ సందర్భంగా డీఎస్‌డీఓ మగ్బూల్ అహ్మద్, జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య మాట్లాడుతూ నేటి నుంచి 10వ తేదీ వరకు 42 వ జూనియర్ బాలుర రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ చాంపియన్ షిప్‌లో నల్లగొండ జిల్లా జట్టు పాల్గొననుందన్నారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథి హాజరై జిల్లా జట్టుకు జర్సీలు అందజేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311802-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
మరిన్ని వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

నల్లగొండ: 9182777626	నల్లగొండ: 9182777635	దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059	సూర్యాపేట: 9182777630	భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059	కోదాడ: 9182777196	తొటుపల్లి: 9182777638

ఎలాంటి ఫీజూ లేకుండా ప్లాట్లు క్రమబద్ధీకరించాలి

- మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

దేవరకొండ ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట(దేవరకొండ), మార్చి 7: ప్రజల నుంచి ఎలాంటి ఫీజు వసూలు చేయకుండా ఎల్ఆర్ఎస్ ద్వారా ప్రజల ప్లాట్లు క్రమబద్ధీకరణ చేపట్టాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధిష్టానం పిలుపు మేరకు దేవరకొండ ఆర్డీఓ కార్యాలయంలో బుధవారం ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్లాట్ల ఉచితంగా క్రమబద్ధీకరణ చేపట్టాలని చెప్పిన కాంగ్రెస్ నేతలే ఇప్పుడు మౌనం వహించడం వారి వైఖరికి అద్దం పడుతుందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వల్లపురెడ్డి, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాశ్‌గౌడ్, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, ముక్కమల బాలయ్య, పరమేశ్, మోహన్‌కృష్ణ, వేముల రాజు, జక్కుల లోక్యనాయక్, బొడ్డుపల్లి కృష్ణ, యాదగిరి, తులసీరాం, జయప్రకాశ్ నారాయణ, ఇలియాస్, సత్యనారాయణ, బాలు, బాబా, శంకర్‌నాయక్, శ్రీనుతదితరులు పాల్గొన్నారు.

నయవంచన కాంగ్రెస్ నైజం

- ఎల్ ఆర్ఎస్‌పై ప్రభుత్వ తీరుపై హాలియాలో ధర్నా
- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

హాలియాలో మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

హాలియా,మార్చి 7: ప్రజలను నయవంచన చేయడం కాంగ్రెస్ పార్టీ నైజమని, త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు రాష్ట్రంలోని 17 ఎంపీ స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి ఓటుతో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి నోముల భగత్ కుమార్ పిలుపునిచ్చారు. ఎల్ఆర్ఎస్‌పై కాంగ్రెస్ విధానాలకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ట్రైకార్‌మాజీచైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులుతో కలిసి గురువారం హాలియాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక విధంగా, అధికారంలోకి వచ్చాక మరోరకంగా వ్యవహరించడం సరికాదన్నారు. కాంగ్రెస్ అధికారంలోనికి వచ్చి మూడు నెలలు కావస్తున్నా నేటికీ రైతు బంధు జమ చేయలేదని, మహిళలకు ఇస్తామన్న రూ. 2,500 ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. అనంతరం బైక్‌లతో ర్యాలీ నిర్వహించి మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, రవినాయక్, తాటి సత్యపాల్, హాలియా పట్టణాధ్యక్షుడు వడ్డె సతీశ్‌రెడ్డి, నిడమనూరు ఎంపీపీ సలహాదారుడు బొల్లం రవి, మార్కెట్ మాజీ చైర్మన్ కామర్ల జానయ్య, ఎంపీటీసీ గుండెబోయిన వెంకన్న, పగడాల సైదులు, నాయకులు భిక్షానాయక్, శ్రీనివాసరెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు పోదిల శ్రీను, సురభి రాంబాబు, ఉడ్తూరి శ్రీనివాస రెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఆడపిల్లల లోటు సమాజానికి చేటు : డీఎంహెచ్‌ఓ

సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ కొండల్‌రావు

నీలగిరి, మార్చి 7: ఆడపిల్లల పట్ల వివక్ష చూపొద్దని డీఎంహెచ్‌ఓ కొండల్‌రావు అన్నారు. తన ఛాంబర్‌లో గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. చాలా ప్రాంతాల్లో ఆడబిడ్డ అని తెలియగానే కొన్ని కుటుంబాలు గర్భస్రావానికి సిద్ధమవుతున్నారని ఇది చట్టరీత్యా నేరమన్నారు. సమావేశంలో గైనకాలజీ డిపార్ట్‌మెంట్ హెచ్‌ఓడీ డా.స్వరూపా రాణి, డాక్టర్లు సుచరిత, యాదయ్య, ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆరుంధతి, ఏపీఆర్‌ఓ హరిప్రసాద్, డీపీఓ ఉమామహేశ్వరి ఉన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

- ట్రెజరీ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి

గంగుల పురుషోత్తంరెడ్డిని సన్మానిస్తున్న ట్రెజరీ ఉద్యోగులు

నీలగిరి, మార్చి 7 : ట్రెజరీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి శాఖకు పూర్వ వైభవం తీసుకవచ్చేందుకు కృషి చేస్తానని ట్రెజరీ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గంగుల పురుషోత్తం రెడ్డి అన్నారు. గెజిటెడ్ ఆఫీసర్స్(టీజీఓ) స్టేట్ అడ్వైజర్ కమిటీ సభ్యుడిగా ఎన్నికై జిల్లాకు వచ్చిన సందర్భంగా గురువారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం నల్లగొండ డీడీగా బాధ్యతలు స్వీకరించిన జి.సంపూర్ణను మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ట్రెజరీ ఉమ్మడి జిల్లా నాన్ గెజిటెడ్ అధ్యక్షుడు జి.రాజేశ్ కుమార్ కార్యదర్శి ప్రశాంత్, కోశాధికారి ఎల్.అశోక్ రెడ్డి, సంఘం జిల్లా అధ్యక్షుడు ఐడీ ప్రసన్నకుమార్, అసోసియేట్ అధ్యక్షుడు ఎండీ జావేద్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి

కేతేపల్లిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

కేతేపల్లి, మార్చి 7 : మోసపూరితమైన హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలుగా మోసం చేస్తున్నదని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విమర్శించారు.మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు బంధు డబ్బులు ఇస్తామంటూ మాటలు చెప్పిన నాయకులు అధికారంలోకి వచ్చి మూడు నెలలు కావస్తున్నా ఇంతవరకు పూర్తి స్థాయిలో డబ్బులు వేయలేదన్నారు. ఎన్నికల ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం జమచేసిన రూ.7 వేల కోట్ల రైతు బంధు డబ్బులు కాంట్రాక్టర్లకు అప్పజెప్పి రైతులను వంచించిన ఘనత కాంగ్రెస్‌కు దక్కిందని విమర్శించారు. కేసీఆర్ పాలనలో చేపట్టిన ఉద్యోగాలకు నియామక పత్రాలు అందజేసి మేమే ఉద్యోగాలు ఇచ్చామంటూ గొప్పలు చెప్పుకోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదన్నారు. గతంలో ఏ ఒక్కరిపైన కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం కుట్రపూరితమైన కేసులు నమోదు చేయలేదని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై కక్షతో కేసులు నమోదు చేసి వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.సమావేశంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, నాయకులు బడుగుల శ్రీనివాస్‌యాదవ్, చల్ల కృష్ణారెడ్డి, కొండా సైదులుగౌడ్, నవీన్‌రావు, పి.సైదులు, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ముదిగొండ వీరభద్రస్వామి ఉత్సవాలు

దేవరకొండరూరల్, మార్చి 7 : మండలంలోని ముదిగొండ భద్రకాళీసమేత వీరభద్రస్వామి శివరాత్రి ఉత్సవాలు శుక్రవారం నుంచి ఈ నెల 15 వరకు నిర్వహించనున్నట్లు, ఆలయ అర్చకుడు మార్చాల శ్రీనివాసశర్మ, ఫణీంద్రశర్మ గురువారం తెలిపారు. నేడు ఉదయం స్వామివారికి అభిషేకాలు, రాత్రి11 గంటలకు స్వామి అమ్మవార్లకు కల్యాణోత్సవం, 11న స్వామివారి రథోత్సవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఛాయా సోమేశ్వరాలయానికి ఉచిత బస్సు

రామగిరి, మార్చి 7: మహాశివరాత్రిని పురస్కరించుకుని నల్లగొండలోని పానగల్‌లోని ఛాయా సోమేశ్వరాలయానికి వచ్చే భక్తులకు ట్రస్మా ఆధ్వర్యంలో నడిపే ఉచిత బస్సు సర్వీస్‌ను న్యూస్ పాఠశాల ఆవరణలో ఆలయ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి గురువారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఉచిత బస్సులను భక్తులు వినియోగంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ రావు, పట్టణ అధ్యక్షుడు ఎండీ అజీజ్, కార్యవర్గం పాల్గొన్నారు.

ఉచిత బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న అనంతరెడ్డి

రేషన్ బియ్యం పట్టివేత

చందంపేట, మార్చి :7 : చందంపేట మండలం గుంటిపల్లి గేటు వద్ద అక్రమంగా తరలిస్తున్న 25 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అధికారులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా దేవరకొండ డీటీసీఎస్ హనుమంతు శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ బియ్యం ఉప్పునూతల మండలం గువ్వలోనిపల్లి గ్రామానికి చెందిన కేశమోని జగదీశ్‌గౌడ్‌కు చెందినవిగా గుర్తించినట్లు తెలిపారు. గ్రామాల్లో రేషన్ బియ్యం అక్రమంగా రవాణా చేస్తే సెల్.984 8849 126కు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఓటు హక్కుపై అవగాహన

చందంపేట(దేవరకొండ), మార్చి 7 : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్, నెహ్రూ యువ కేంద్రం సౌజన్యంతో గురువారం దేవరకొండ ఎంకేఆర్ డిగ్రీ కళాశాలలో ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటీ మాట్లాడుతూ 18 యేండ్లు నిండిన యువత ఓటరుగా నమోదు కావాలని కోరారు. కార్యక్రమంలో తాళ్ల సురేశ్, శ్రీధర్‌గౌడ్, కృష్ణకిశోర్, ఉమేశ్, శ్యాంసన్, రవినాయక్, రామరాజు, వెంకటేశ్, మాస్టర్ శ్రీను, జగన్, రవి, అంజి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నాంపల్లి, మార్చి 7 : మండలంలోని దామెర గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను మాజీ సర్పంచ్ దామెర యాదగిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ నిధులతో పనులు చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బత్తుల వెంకటయ్య, కడారి పెద్దులు, బచ్చనబోయిన పెద్దులు, మండల రవి, నాగార్జున, శ్రీనివాస్, యాదగిరి పాల్గొన్నారు.

చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే బాలూనాయక్
- దేవరకొండలో కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ

చందంపేట(దేవరకొండ), మార్చి 7 : మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూ నాయక్ అన్నారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో చందంపేట, నేరేడుగొమ్ము, డిండి, పీఏపల్లి, చింతపల్లి, మల్లేపల్లి మండలాలకు చెందిన 245 మందికి మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను గురువారంఆయన పంపిణీ చేసి మాట్లాడారు. మహిళా సాధికారత దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఎన్నికల హామీలో భాగంగా మహిళలకు ఉచిత ఆర్టీ సీ బస్సు ప్రయాణం కల్పించినట్లు గుర్తు చేశారు. రూ.500లకే గ్యాస్ సిలిం డర్, 200 యూనిట్ల ఉచిత కరెంటు పథకాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. త్వరలో కల్యాణలక్ష్మి పథకంలో భాగంగా త్వరలో తులం బంగారం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ప్రజాపాలన ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీరాములు, ఎంపీపీ జానీ యాదవ్, పార్వతీచందునాయక్, జడ్పీటీసీ బుజ్జి లచ్చిరాంనాయక్, దేవరకొండ తాసీల్దార్ సంతోష్‌కిరణ్, శ్రీనివాసులు, పీఏసీఎస్ చైర్మన్లు జాలె నర్సింహారెడ్డి, శ్రీశైలంయాదవ్, కొర్ర రాంసింగ్‌నాయక్, హరికృష్ణ, పాపానాయక్, సిరాజ్ ఖాన్, ముక్కమల వెంకటయ్యగౌడ్, డీటీ సీఎస్, ఆర్ఐ పాల్గొన్నారు.

చేనేత వస్త్రాలను ఆదరించాలి : ఎమ్మెల్యే బీఎల్ ఆర్

చేనేత హస్తకళా మేళాను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, మార్చి 7: చేనేత వస్త్రాలను ఆదరించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. స్థానిక సమ్మిడి వీరారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో గురువారం కళాభారతి చేనేత హస్తకళ మేళాను ఆయన ప్రారంభించి మాట్లాడారు. చేనేత కార్మికులు తయారు చేసిన వస్త్రాలు ఎంతో మన్నికగా ఉంటాయని అన్నారు. చేనేత వస్త్రాలను ఆదరించి చేనేత కార్మికులకు ప్రతి ఒక్కరు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో దేశిడి శేఖర్‌రెడ్డి, నాయకులు గోదాల జానకీరాం రెడ్డి, కళాభారతి అధ్యక్షుడు జిల్లా సత్యనారాయణ, కార్యదర్శి కిశోర్‌ఉన్నారు.

ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలి

పోలీస్ అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ చందనా దీప్తి

- ఎస్పీ చందనాదీప్తి

నీలగిరి,మార్చి 7 : రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఇచ్చిన మార్గదర్శకాలను పోలీస్ అధికారులు పకడ్బందీగా అమలు చేసి ప్రశాంత వాతవరణంలో ఎన్నికలె జరిగేలా చూడాలని ఎస్పీ చందనా దీప్తి పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులకు ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై డీఎస్పీ, సీఐ, ఎస్‌హెచ్‌ఓలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషనర్ అధికారి ఆదేశాల మేరకు పోలీసు అధికారులు తమ విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎన్నికల నిబంధనలపై క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలన్నారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా మెస్సేజ్‌లు పెట్టే వారిపై పూర్తి నిఘా ఉంచాలన్నారు. అనంతరం జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ పరమేశ్ ఎన్నికల కోడ్ సమయంలో పోలీస్ అధికారులు విధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణా ఇచ్చారు. కార్యక్రమంలో అదనపుఎస్పీ బి.రాములు నాయక్, ఎస్‌బీ డీఎస్పీ జి.రమేశ్, నల్లగొండ దేవరకొండ, మిర్యాలగూడ డీఎస్పీలు శివరాంరెడ్డి, గిరిబాబు, రాజశేఖర్ రాజు, డీసీఆర్‌బీ డీఎస్పీ సైదా లు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక స్వేచ్ఛ కలిగి ఉండాలి

రామగి :మహిళలు ఆర్థిక స్వేచ్ఛ కలిగి ఉండాలని ఎస్పీ చందనాదీప్తి అన్నారు. ఎన్‌జీ కళాశాలలలో గురువారం నిర్వహించిన మహిళా దినోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్, ప్రముఖ నటి, ఇండి ఫేమ్ సీ